


ఆరోజు నిద్ర లేచినప్పటి నుంచీ జగపతి విసుగ్గా ఉన్నాడు. రాత్రంతా సరిగా నిద్ర లేదు. ఒకటే ఉక్క-- సీలిగ్ ఫాను అర్థ రాత్రి ఉన్నట్టుండి దయ్యం పట్టినట్టు ఒకటే రొద మొదలు పెట్టింది. అం టులో కర్ర ఉంటే విరగ్గొట్టి పారేసేవాడ . భరించలేక స్విచ్ ఆఫ్ చేశాడు. కొని నాలుగ సంవత్సరాలు కాలేదు. అప్పుడే చెడ్డది. బేరి గ్స్ పోయాయి కాబోలు. ఆ పోయేవి పగటిపూ పోకూడదూ? తక్షణం ఇంకో ఫాను కొని పారే వాడు. ఏతెల్లారు జామో కా నకునుకు పట్టింది. ఎండ కళ్ళలో పొడుస్తుంటే లేచాడు. టైమెంతయిందోనని చూస్తే గడియారం గోడమీ ంచి కొంద ముచ్చులా వెక్కిరించింది. బ్రహ్మముహూర్తంలో ఆ రెండు ముళ్ళూ శ్చల సమాధి లోకి జారుకున్నాయి. కీ ఇచ్చి డ్రాయర్లోంచి రిస్ట్‌వాచ్ తీసి చూసి ఎనిమిది గంటలు టైం పెట్టేసరికి అదే పనిగా అది గ ంటమీద గంట నిరవధికంగా టంగ్‌టంగ్‌న క ట్టటం ప్రారంభించింది. కొని సంవత్సరంకా దు. చూపులకి డాబే ని పనికి ఓడు, కీ అం పోయేదాకా ఈ గంట ఆగవా! హరిభగవంతుడా! ఈ శబ్ద బ్రహ్మ ని నిశ్శబ్దసీమలోకి ఎలా ఆవాహన చెయ డం! జగపతికి చప్పున గుర్తొచ్చింది. శబ్దాన్ని శబ్దంతోనే ఛేదించాలి. వెంటనే ట్రాన్సి స్ట దుకుని స్విచ్ ఆన్ చేశాడు. అది టూ న్ వన్. స్విచ్ వేసే హానుభావుడు దొ కే దొరికాడుకదా అని అది వెంటనే బాండ్ మేళాలతో ఉరుములు పిడుగుల ఫెళ ఫెళా ళ అని సమ్మేళనం స్తూ ధణంధణ రాగాల పన అందుకొంది. అ రిపడి జగపతి దానిని నొక్కేశాడు. వాల్యూం కంట్రోల్ చెడ్డది. ఛీ. పట్టి ద దగమారి కొనుగోలు. వాలూ ం కంట్రోల్ మీద చెయ్యిపడితేసరి, అల్సేషియన్‌లా భౌ భౌ మంటుంది! విసిరి పుచ్చుక నేలకి ఢామ్మని కొట్టాలనిపించింది జగపతికి. తమాయించుకొన్నాడు. చెడటం అనేది వస్తువుల స్వభావం. వీటిని మెకానిక్ మాటి మాటికీ చితకబొడుస్తూ ఉండాలి. జగపతి ఉస్సూరంటూ కాలకృత్యాలు తీర్చుకొని కాఫీకై ఎదురుచూసి తను పరాకు చిత్తగిస్తున్నా వెంటనే తెలుసు కున్నాడు.

ఆ రోజు నౌకరు సెలవు! కాఫీ త కాచుకోవాలి. వరండాలో గుమ్మం దగ్గి పాలవాడు పెట్టిపోయిన పాల సీసా తీసుకు వంటింట్లోకి పోయి, గాస్ స్టౌ వెలిగి టానికి లైటర్ వెతికి, స్విచ్ క్లిక్ మని చాడు. అది వెలగలేదు. స్టోన్ మళ్ళీ వేయిం లని నౌకరు కుర్రాడు అంతకుముందు అ గుర్తుకి వచ్చింది. కోపంతో దాన్ని నే కొటాడు. నిప్పుపుల్లతో స్టౌ వెలిగించుక కాఫీ తయారుచేసుకుని తాగి కాస్త స్థిమి పడ్డాడు జగపతి. ఇంతలో పేపరు ర టంతో అతని విసుగుదల మరుగున పడ్డ

ఆఫీసు టైమవుతుంటే స్నానం ప రాలు ముగించుకుని డ్రెస్ చేసుకుని స్కూట తియ్యటానికి వరండాలోకి వచ్చాడు జగప అదే సమయంలో వాకిట్లో ఓ ఖరీదై కారాగింది. గేటు తెరుచుకుని వస్తు వ్యక్తిని చూసి జగపతి కొంత సంభ్ర



చేరాడు. అతను ప్రముఖ వ్యాపారస్తుడు, పారిశ్రామికవేత్త గంగారావు.

"నమస్కారం సార్"

"నమస్కారం–రండి, రండి"

సాదరంగా ఆహ్వానించాడు జగపతి. డ్రాయింగ్ రూంలో సోఫామీద కూర్చున్నాడు. ఎదురుగా కూర్చున్న గంగారావుని చూసి చిరునవ్వుతో అన్నాడు.

"ఏమిటి ఇలా దయచేశారు"

"అయ్యో! తమరి దయకోసమే. అన్నట్టు గారేజిలో కారు కనిపించదేం సార్."

జగపతి కొంచెం నొచ్చుకున్నాడు. కొనటమే ఓ సెకండ్‌హాండ్ కారు కొన్నాడు. స్టేటస్ కోసం. తను కొత్తగా పర్చేజ్ ఆఫీసర్ అయాడు. కారు లేకపోతే హోదాగా ఉండదు. సరికొత్తది కొనాలంటే సాధ్యం కాదు. బోలెడవుతుంది. వెధవ కారు కొన్నప్పటినించీ రోజుకోసారి చెడిపోతుంది. ఇతను ఇలా వస్తాడని తెలిస్తే రెండురోజులు అట్టే పెట్టేవాడు. కాస్త దర్జాగా ఉండేది.

"ఇంజన్ రీ బోరింగ్‌కి మొన్నే పంపానండీ,"

"పోనీ నా కారు వాడుకోండి అది మీదే అనుకోండి ఇవాళ్టినించీ – రీ బోరింగ్ అయిన తరవాత అమ్మేసెయ్యండి ఆ పాత కారు. ఇది నా గిఫ్ట్ –"

"అహ హ – ఇంకా నయం. సరే, మీ అభిమానానికి కృతజ్ఞుడిని. అవసరమైతే కబురు పెడతాను. ప్రస్తుతం స్కూటర్ ఉంది లెండి. ఇంతకీ మీరు....

"ఆc. ఆc. చెప్తా. చూడండి పర్చేజ్ ఆఫీసర్‌గారూ – మరేమీ అనుకోవద్దు. మీరు స్పేర్స్‌కి టెండర్లు పిలిచారు కదా. మేమూ దరఖాస్తు చేశాం. మా శాంపుల్ మీ ఆఫీసులో వుంది. అది మీరు ఓ.కె. చేస్తే మీ మేలు మర్చిపోం. అఫ్‌కోర్స్ – హయ్యర్ లెవెల్స్‌లో ప్రయత్నం చేశాననుకోండి. మీరు చెయ్యగలిగిన సహాయం చెయ్యాలని ప్రార్థిస్తున్నా ఊరికే వద్దు. ఇదిగో –" బ్రీఫ్‌కేస్ సగం తెరిచి చూపాడు గంగారావు. జగపతి కళ్లు మిరుమిట్లు గొల్పాయి.

"సారీ – ఇది నా ఒక్కడివల్ల జరిగేది కాదు. ప్రొసీజర్ ప్రకారం నేను చెయ్యవలసింది చేస్తా. ఏమీ అనుకోవద్దు –"

"మొహమాట పడకండి సార్. కాస్త దాహం యిప్పిస్తారా? చూడండి నేను మొహమాటపడకుండా అడుగుతున్నాను మనలో మనకేమిటి సార్ –"

"సాఫ్ట్ డ్రింక్స్ తెస్తా వుండండి."

జగపతి లేచి ఇంట్లోకి వెళ్ళి ఫ్రిజ్ నోరు తీశాడు. సాఫ్ట్ డ్రింక్ బాటిల్స్ రెండు తీశాడు. వెచ్చగా తగిలాయి అవి అతని వేళ్ళకి. అప్పుడు గుర్తుకు వచ్చింది అతనికి ఫ్రిజ్ చెడి రెండు రోజులయిందని. ముఖం మీద చెమట చేరింది. ఆ బాటిల్స్ తీసుకొచ్చి గంగారావుకి ఒకటి ఇచ్చి తను ఒకటి తీసుకున్నాడు.

"క్షమించాలి. చల్లగా లేవు. ఫ్రిజ్‌వర్క్ చెయ్యటం లేదు. రెఫ్రిజరెంట్ గాస్ మళ్ళీ నింపాలి కాబోలు మెకానిక్ నిన్న వచ్చి చూసి అన్నాడు. "అది డిస్పోజ్ చెయ్యండి సార్." రేపు – ఎందుకూ, ఈ సాయంకాలమే కొత్తది నేను పంపిస్తా."

"అహహా –"

"ఏమిటి సార్, అలా బిడియపడతారు? రెండు, మూడు రోజుల్లో కాస్త మా పని పూర్తి చేస్తారు కదూ – వస్తా, సెలవు. బ్రీఫ్‌కేస్ మీ అల్మైరాలో వుంది."

గంగారావు చప్పున లేచి వెళ్ళసాగాడు. జగపతి ఏర్పాటుకు దయాడు. అతనేంచెప్తున్నా వినిపించుకోకుండాగంగారావువెళ్ళిపోయాడు. జగపతికి ఏం చెయ్యాలో తోచలేదు.

మరిరోజు మోకాలోద్ద నేల!

జగపతి స్కూటర్ స్టార్ట్ చేసి ఆఫీసుకి చేరాడు. అతని కేదో భయంగా వుంది. ఏదో ఉత్సాహంగానూ వుంది. ఎందుకోఅందరితో చలాకీగా వుండాలనిపించింది. కాస్త కసురుకోవాలని అనిపించింది.

స్టెనో యేవో ఉత్తరాలు టైప్‌చేసి అతని ముందు పెట్టింది.

"హలో విశాలా!" అన్నాడు హుషారుగా.

ఆమె బిడియంగా మందహాసం చేసింది. అంతలోనే జగపతి భ్రుకుటి ముడిచాడు సంతోషంగా అన్నాడు.

"వాట్–ఏమిటి ఈ టైపింగ్. "టి" అక్షరం ఎక్కడా సరిగ్గా కనపడలేదేం? "టీ" కావాలా?"

విశాల విస్తుపోయింది. గుడ్లనీరు కుక్కుకుంటూ అంది.

"ఆ అక్షరం చెడిందండీ– సరిగా టైపవటంలేదు."

"చెడిందీ! అవును. ఎందుకు చెడదు! నువ్వు టీ తాగలేదని ఆ అక్షరానికి తెలిసిపోయింది. ఆ విషయం అది నాకు గుర్తు చేస్తోందన్నమాట. ఇవాళ సాయంకాలం నేను నీకు టీ ఇస్తున్నాను. అవును. ఎల్లోరాలో. ఏం?"

విశాల ఉక్కిరిబిక్కిరయింది. అతను పర్చేజ్ ఆఫీసరు. మంచి క్వాలిఫికేషన్లు ఉన్న వాడు. ఇంకా పైకి పోతాడు. తను సాధారణ స్టెనో. టెంపరరీ స్టెనో. తనతో అతను ఎందుకు చనువు తీసుకొంటున్నాడు. ఈ రోజే కాదు. అతను తనతో చాలాసార్లు చొరవగా మాట్లాడాడు. ఒకవేళ అతను తనని– ఏమిటి, పిచ్చి కాకపోతే ఈ ఐడియాలు. తనకేమైనా పెద్ద అంతస్తుందా, డబ్బుందా, పలుకుబడి ఉందా, గొప్ప అందం ఉందా?

"ఒప్పుకున్నట్టే కదా!" అతను ఆమె మౌనాన్ని వినియోగించుకొన్నాడు.

విశాల ఇరకాటంలో పడ్డది! పోనీ. ఒప్పుకుంటే మాత్రం ఏం? టీయే కదా! ఆమె మందహాసం చేసింది. జగపతిలో ఉత్సాహం పెల్లుబికింది. చప్పున అనేశాడు.

"నువ్వంటే నాకెంతో ఇష్టం విశాలా, నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నువ్వు ఒప్పుకుంటే మనం పెళ్ళి చేసుకుందాం. ఏమంటావు?"


విశాల బిత్తరపోయింది. ఉక్కిరిబిక్కిరయింది. అతని వైపు అయోమయంగా చూసింది.

"ఆలోచించుకో. తొందర్లేదు. ఆఫీస్ టైం కాగానే పోదాం. ఆ హోటలు చాలా దూరమైనా ఏకాంతంగా లాన్స్‌లో కూర్చునే సదుపాయం ఉంటుంది. స్కూటర్ మీద పోదాం? ఏం అభ్యంతరమా?

విశాలకి ఏమనటానికి తోచలేదు.

"అభ్యంతరం లేదు కదూ! ఓ కె అన్నట్టు – ఈ మెసేజ్ కాస్త ఫోనోగ్రామ్ ద్వారా పంపు విశాలా" అతను బిజినెస్ మెసేజ్ ఏదో ఆమెకి అందించాడు.

మెసేజ్ తీసుకుని విశాల వెళ్ళిపోతుంటే జగపతి ఆమె నడకలోని సొంపునీ, వయ్యారాన్ని కళ్ళప్పగించిచూశాడు. ఆమెని అలా స్పష్టంగా చూడటం అతనికి అదేమొదటిసారి! విశాల అందమైంది అనిగట్టిగా అనటానికి వీల్లేకపోయినా ఆమెలో ఏదో ఆ




క్షణ ఉంది అనుకున్నాడు. అతనిలో ఏదో తపన, ఏదో కోరిక, ఏదో ఆశ కలిగాయి. ఆమెలో కొంత అమాయకత ఉందని కూడా అతను కనిపెట్టాడు. నిజంగా తనకి ఆమెని పెళ్ళి చేసుకోవాలనిఉందా జగపతి తిరిస్కరించాడు. నిజానికి ఆమెలో ప్రేమించదగింది ఏముంది? కాని ఆమె తన కావాలనిపిస్తోంది ఏదోతృష్ణ! జగపతి ఆలోచనలు పరిపరివిధాల పోయాయి. అప్రయత్నంగా ఫోన్ రిసీవర్ తీసుకొన్నాడు. తనని ఏదో శాసిస్తున్నట్టు, ఆ శాసనాన్ని తుచతప్పకుండ తను అమలుపరుస్తున్నట్టు అతనికి అనిపించింది. ఎల్లోరాలో డబుల్‌రూం బుక్‌చేయాలి. అవతల నించి జవాబులేదు. అసలు ఆ ఫోను పనిచెయ్యటం లేదని ఎంక్వయిరీలో తెలిసింది. అతనిచేతులు రిసీవర్‌ని యధాస్థానంలో పెట్టాయి. డామ్‌ది ఫోన్. ఇప్పుడే అదిచెడాలా!

సాయంకాలం ఆఫీసు నించి అందరూ వెళ్ళిపోయేదాకా జగపతి తచ్చాడాడు. తరవాత స్కూటర్ తీసి గేటు దగ్గిరకి వచ్చాడు. అక్కడ ఓపక్కగా విశాల నిలబడి ఉంది. సంతోషంతో పొంగిపోయాడు. స్కూటర్ ఆమెదగ్గర ఆపాడు. ఆమె వెనకకూర్చొంది.

స్కూటర్ సాగిపోతోంది. జగపతి ఆఘ మేఘాలమీద పోతున్నాడు. విశాలకిఏమిటో బెరుకుగా ఉంది. ఉన్నట్టుండి స్కూటర్ అకస్మాత్తుగా ఆగిపోయింది. విశాల దిగి పక్కన నుంచుంది. జగపతి స్కూటర్ దిగి స్టాండ్ వేశాడు. జేబురుమాలుతో ముఖం తుడుచుకొన్నాడు.

"రెచెడ్ స్కూటర్. సమయానికి చెడాలా! పెనపటారం లోపలలొటారం అన్నట్టు పైషోకే గాని పట్టిదండగ మనుస్కూటర్" విసుక్కొన్నాడు జగపతి విశాల ఏమీ అనకపోతే బాగుండదని నవ్వుతు అంది.

"ప్రాణం లేని స్కూటర్‌కి సమయాసమయాలెలా తెలుస్తాయండి?"

అబ్బ విశాలా! ఈ మధ్య ముఖ్యంగా ఇవాళ నా అనుభవాలుతలుచుకుంటేనవ్వాలో ఏడవాలో తెలీదు. సీలింగ్ ఫాన్ చెడింది, గోడగడియారం చెడింది. ట్రాన్స్‌సిస్టర్ చెడింది, గాస్‌లైటర్ చెడింది. కారు చెడింది. ఇంటికొచ్చిన అతిధికి కాస్త కూల్ డ్రింక్స్ ఇద్దామంటే ఫ్రిజ్ చెడింది హోటల్‌కి ఫోన్ చేద్దామంటే – అదే రూం కోసం– ఐరెన్–సీట్లు రిజర్వేషన్ కోసం ఫోన్‌చేద్దామంటే వాళ్ళఫోన్ చెడింది. ఇక నీతో సరదాగా టీ తీసుకుందామని వెడుతుంటే ఈ దౌర్భాగ్యపు స్కూటర్ చెడింది. యాక్సిలరేటర్ కట్ అయిందో, క్లచ్ వైర్ స్లిప్ అయిందో, అసలు పెట్రోలులోనే తప్పు వుందో ఏమిటో ఇహ దాన్ని మరమ్మత్తు చెయ్యాలి. అదృష్టవశాత్తూ యిక్కడ దగ్గర్లో వర్క్‌షాప్ వుంది. అక్కడి దాకా తోసుకుపోక తప్పదు. ఛీ, ఛీ, ఏ వస్తువు కొన్నా, అది పని చేసినట్టే చేసి తక్కున చెడి ఊరుకుంటుంది. ఖర్మ అనుకో! ఒక్కటంటే ఒకటి సరిగా పని చెయ్యదు. అసలీ ప్రపంచంలో చెడని వస్తువంటూ వొకటుందా అంట. అందువల్ల నాగరికతకి చిహ్నమైన యీ రక రకాల వింత వస్తువుల్ని ప్రక్కన వదిలేసి ఘనంగా ఆదిమ నాగరికత వైపు తిరుగు ప్రయాణం చెయ్యటం మంచిది. ఏమంటావు?"

విసుగ్గా, గంభీరంగా మొదలుపెట్టి కొంచెం హాస్యంతో ముగించిన జగపతి ప్రసంగం వింటూ విశాల అతని ముఖంలోకి తేరిపార చూస్తోంది.

"ఏమంటావు?" రెట్టించాడు జగపతి.

విశాల మందహాసం చేసింది.

"సరే, ఈ స్కూటర్ వర్క్‌షాపులో ఇచ్చి వస్తాను. నువ్విక్కడే వుండు. టాక్సీ మీద పోదాం,"

జగపతి స్కూటర్ తోసుకుంటూ షాపు వైపు నడిచాడు. అతను తిరిగి వచ్చేసరికి అక్కడ విశాల లేదు. అతను ... డయాడు. ఆమె ఎందుకు వెళ్ళిపోయిందో ... అతనికి టాక్సీ ఎక్కటానికి బుద్ధి ... స్కూటర్ కోసం ఆగాలని పించలేదు. ... మీదా పోటానికి మన సొప్పలేదు. ... సాగాడు. నడిచి నడిచి కాళ్ళు నొప్పి పుట్టసాగాయి. ఓ కిల్లీ కొట్టు దగ్గర ... పించగా ఈసురో మంటూ కూలబడ్డాడు. వెంటనే అతనికి జ్ఞానోదయమైనట్టు ... నవ్వొచ్చింది.

గజపతి ఇంటికి చేరే సరికి ఫోన్ మోగు తోంది.

"హలో"

"ఎవరు, ఆఫీసరు గారేనా, నేను గంగారావుని – ఏం లేదు, ఆ కాంపిటీ ... గతి ఓ సారి గుర్తు చేద్దామని —"

"సారీ – అది బొత్తిగా నాణ్యత ... శాంపుల్ – అసంభవం – దాన్ని ... నేను ఓ. కె. చెయ్యలేను. సారీ." ... కఠినంగా అన్నాడు జగపతి. ఫోన్ ... రుగా పెట్టేశాడు.

ఫోన్ మళ్ళీ మోగింది. కోపంగా ... వర్ అందుకున్నాడు జగపతి.

"ఆఫీసరు గారేనా? నేను విశాల ... సారీ, క్షమించండి, ఏమీ అనుకోవద్దు ..."

"ఓ. కె." అన్నాడు జగపతి ప్రశాంతంగా మృదువుగా.